# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE
REACHING NATIONS

India's National Spiritual Newspaper


₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXX | YEAR OF OUR LORD JESUS CHRIST, 2025 MAY | No. 06

## THE HOLY BIBLE



Please memorize this portion

యెషయా 56:1-5

1. యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు నా రక్షణ వచ్చుటకు సిద్ధముగా ఉన్నది నా నీతి వెల్లడియగుటకు సిద్ధముగా ఉన్నది. న్యాయ-విధిని అనుసరించుడి నీతిని అనుసరించి నడుచుకొనుడి.

2. నేను నియమించిన విశ్రాంతి దినమును అపవిత్రపరచకుండ దానిని అనుసరించుచు ఏ కీడు చేయకుండ తన చేతిని బిగబట్టువాడు ధన్యుడు ఆ ప్రకారము చేసి దాని రూఢిగా గైకొను నరుడు ధన్యుడు.

3. యెహోవాను హత్తుకొను అన్యుడు నిశ్చయముగా యెహోవా తన జనులలోనుండి నన్ను వెలివే-యునని అనుకొనవద్దు. షండుడు నేను ఎండిన చెట్టని అనుకొనవద్దు.

4. నేను నియమించిన విశ్రాంతి దినములను ఆచరించుచు నా కిష్టమైనవాటిని కోరుకొనుచు నా నిబంధన నాధారము చేసికొనుచున్న షండులను గూర్చి యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు.

5. నా యింటను నా ప్రాకారములలోను ఒక భాగ-మును వారికిచ్చెదను కొడుకులు కూతుళ్లు అని యనిపించుకొనుటకంటె శ్రేష్ఠమైన పేరు వారికి పెట్టుచున్నాను కొట్టివేయబడని నిత్యమైన పేరు వారికి పెట్టుచున్నాను.

# సవాళ్లను ఎదుర్కొనుటకు మీరు చాలినంత బలము కలిగియున్నట్లయితే, జాగ్రత్తగా ఉండుము!

IF YOU ARE STRONG ENOUGH TO FACE CHALLENGES, **BE CAREFUL!**

రెవరెండ్. ఏంజెలిన్ సెల్వకుమారి



ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల విస్తరించబడిన కుటుంబసభ్యు-లందరికి శుభములు!

తండ్రియైన దేవుని నుండియు మరియు ప్రభువైన యేసుక్రీస్తు-నుండియు కృప మరియు సమాధానములు కలుగునుగాక.

ఇటీవల, నేను నా పాస్‌పోర్టును ఎక్కడో పెట్టేశాను. నేను అంతట వెదకాను కాని దానిని కనుగొనలేకపోయాను.

అది నన్ను వెర్రిదానిగా నడిపించుచుండెను! నేను దానిని ఎక్కడ ఉంచానో ఖచ్చితముగా ఎరుగుదును, అయినప్పటికి దానిని తిరిగి పొందడానికి నేను వెళ్లినప్పుడు, అది అక్కడ లేదు. నేను ప్రతి మూలను వెదకాను, ఎంతో చింతకు గురియయ్యాను. తప్పిపోయిన పాస్‌పోర్టు నా ఆలోచనలను ఆక్రమించుకున్నాయి - నేను దేనిమీద మనస్సు ఉంచలేకపోయాను, నిద్రించిన లేక మేలుకున్న. అత్యంత ప్రాముఖ్యముగా, అది నాకు అత్యంత అవసరముగా ఉండెను. క్రొత్తదాని కొరకు దరఖాస్తు చేసుకొనడానికి నాకు సమయము లేకుండెను లేక దానిని తరువాత వెదకవచ్చు అని తీరికగా ఉండే అవకాశము లేకుండెను.

నేను నా ఇంటిలో పిచ్చిగా దానిని వెదకినప్పుడు, నాకు లూకా సువార్త 15వ అధ్యాయము జ్ఞాపకము వచ్చినది - తప్పిపోయిన గొఱ్ఱె, తప్పిపోయిన వెండి నాణెము మరియు తప్పిపోయిన కుమారుని గూర్చిన ఉపమానములు. తప్పిపోయిన గొఱ్ఱెను గురించి నేను చదివిన ప్రతిసారి, ఎందుకు గొఱ్ఱెలకాపరి 99 గొఱ్ఱెలను విడిచిపెట్టాడు? అని నాకుగా నేను ఆశ్చర్యపోయాను.

తరువాయి భాగము 4వ పేజిలో



## ప్రతిధ్వనించు పిలుపు

### క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశము !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.


తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

* Please Subscribe and Share *

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

REACHING NATIONS

## from your dearly beloved brother...





### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.


**HON. EDITOR-IN-CHIEF**
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.

**EX MANAGING EDITOR**
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**GENERAL MANAGER**
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.

**ADMINISTRATION**
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)

**EDITORIAL BOARD**
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.



**EDITOR, PUBLISHER & PRINTER**


Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95661 31858

**E.MAIL**
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org

**YOUTUBE CHANNEL**
Echo of His Call


నీ భారము యెహోవామీద మోపుము ఆయనే నిన్ను ఆదుకొనును
నీతిమంతులను ఆయన ఎన్నడును కదలనీయడు.
-కీర్తన 55:22

యేసుక్రీస్తునందు ప్రియులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు మహిమగల నామములో మీకందరికి శుభములు తెలియజేయుచున్నాము!

ప్రతిధ్వనించు పిలుపు గత నెల మాసపత్రిక నుండి మీరు పొందుకున్న ఆశీర్వాదములను గురించి మీ స్పందనలను మేము ఎంతగానో మెచ్చుకొనుచున్నాము. మీ ప్రార్థనలు మరియు సహకారము మాకు ఎంతగానో సహాయపడుచున్నాయి మరియు మేము వాటిని నిరంతరము వెదకుచున్నాము. ప్రభువు మిమ్మలను సమృద్ధిగా ఆశీర్వదించునుగాక!

దేవునియొక్క సమృద్ధి కృపచేత, అనేక పరిచర్య సంఘటనలు గత నెలలో సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల క్యాంపస్‌నందు విజయవంతముగా నిర్వహించబడ్డాయి, యౌవనస్థుల క్యాంపు, బహిరంగ



*Youth Camp at St. Paul's Matriculation School Campus*

సభ, పిల్లల పరిచర్య, దేవుని సంఘ పరిచర్యలు, మరియు మా పాఠశాలయొక్క వార్షికోత్సవ కార్యక్రమములు. కిండర్‌గార్టెన్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ దినము మరియు పాఠశాల వార్షికోత్సవ దినము ఏప్రిల్ 11 మరియు 17వ తేదిలలో వరుసగా జరిగాయి. పరిశుద్ధాత్మ సన్నిధి మరియు నడుపుదల ఈ కార్యక్రమములన్నింటిలో చాలా శక్తివంతముగా మరియు స్పష్టముగా కనిపించెను.




*Pr. S. Sam Selva Raj's Speech in Open-Air Meeting*

దేవుని సంఘ పరిచర్యలు మరియు పిల్లల పరిచర్యలు వేలచేరినందు ఉన్న నెహెమ్యా బైబిల్ కళాశాల క్యాంపస్‌నందు నిరంతరము అభివృద్ధి చెందుచున్నాయి. వేదాంతములో 1 సంవత్సరము డిప్లమో కార్యక్రమము జూన్ 02వ తేదిన క్రింది ఎంపికలతో ప్రారంభమవుతుందని ప్రకటించుటకు మేము ఎంతగానో సంతోషించుచున్నాము.

### (ఎ). రెసిడెన్షియల్ (హింది మీడియమ్) - వేలచేరి క్యాంపస్

వారికి సంబంధించిన ప్రాంతములలో ప్రభువును సేవించుటకు ఇష్టము ఉన్న మరియు అర్హత కలిగిన పురుష అభ్యర్థులకొరకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. అర్హతకలిగిన విద్యార్థులకు స్పాన్సర్‌షిప్ అందుబాటులో ఉన్నది.


Our Ministries: ☼ ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ☼ BIBLECOR - Postal Courses (3 languages) ☼ YouTube Ministry ☼ Online Courses ☼ Theological Correspondence Courses (2 languages) ☼ Church Planting ☼ Nehemiah Bible Colleges ☼ Gospel Printing Press ☼ Great Commission Partners ☼ St. Paul's Matriculation School ☼ Crusades ☼ Community Development

### (బి) సాయంకాల బైబిల్ కళాశాల (తమిళ్ మీడియమ్- నాన్- రెసిడెన్షియల్)

ఈ తరగతులు సోమవారము, మంగళవారము మరియు గురువారములలో సాయంకాలము 6:30 నుండి 8:30 నిమిషములవరకు నిర్వహించబడును.

స్థలములు. చేపాక్ మరియు సంతోషపురమ్ నెహెమ్యా బైబిల్ కళాశాలలు.

అదనముగా, తమిళ్ సాయంకాల కోర్సులు వేలచేరినందు 2025-2026వ అకాడమిక్ సంవత్సరమునకుగాను ప్రారంభమగును.

ఈ ఆత్మసంబంధమైన విద్యా కార్యక్రమముల కొరకు మీ ప్రార్థనలను మేము దీనమనస్సుతో కోరుకొనుచున్నాము మరియు తగిన విద్యార్థులకు వాటిని పరిచయము చేయాలని మిమ్ములను ప్రోత్సహించుచున్నాము.

### ప్రతిధ్వనించుపిలుపు యొక్క డిజిటలైజేషన్:

2026వ సంవత్సరము నుండి, మేము సవరించిన పోస్టల్ చార్జీలను భరించాల్సి ఉంటుంది అవి మా ఆర్థిక సామర్థ్యము కంటే ఎంతో ఎక్కువగా ఉన్నాయి కాబట్టి ప్రతిధ్వనించు పిలుపు యొక్క ప్రతిధ్వనిని డిజిటల్ ఫార్మాట్‌కి మార్చాలని ప్లాన్ చేస్తున్నాము. ముద్రణయొక్క ధర మరియు స్టేషనరీ విలువ కూడ నిరంతరము ఎక్కువగుచున్నది. ఆర్థిక పరిమితుల కారణమున, మేము ఈ ఖర్చులను భరించుటకు ఎంతో ఇబ్బందిని ఎదుర్కొనుచున్నాము.

నిజముగా ఆసక్తి ఉన్న చదువరులు మాసపత్రికను వెంటనే పొందారు అని నిర్ధారించుకొనడానికి, మేము దానిని సోషల్ మీడియా, ఈ-మెయిల్, వాట్సాప్, ప్రత్యేక పోస్టు మరియు కొరియర్ సేవల ద్వారా పంపిస్తాము.

ఈ లావాదేవీని సులభతరము చేయడానికి, క్రింది వివరములను దయచేసి మాకు పంపించుమని మేము మిమ్ములను వేడుకొనుచున్నాము.

1. మీ పూర్తి మరియు ఖచ్చితమైన మెయిలింగ్ చిరునామా.
2. మీ ప్రస్తుత ఫోన్ నంబర్ మరియు వాట్సాప్ నంబర్.
3. మీ విలువైన ఈ-మెయిల్ చిరునామా (అందుబాటులో ఉన్నట్లయితే)

ఈ వివరములన్నియు సరిగ్గా పంపుచున్నారో లేదా నిశ్చయముగా చూసుకొనుము, లేకపోతే, మీరు భవిష్యత్తులో సంచికలను పొందలేరు. ప్రతిధ్వనించు పిలుపుతో క్రమముగా ఇప్పటికే సరియైన సంబంధము కలిగియున్న చదువరులకు ఈ అప్‌డేట్ వర్తించదు. ప్రాముఖ్యమైన మన సంబంధమును కాపాడుకొనుటకు మరియు కొనసాగించడానికి మేము ఎంతో ఆసక్తిగా ఉన్నాము.

### ప్రతిధ్వనించు పిలుపు పరిచర్య కొరకు ప్రార్థన విన్నపములు:

క్రింది పరిచర్యల కొరకు మీ ప్రార్థనలను మేము ఆసక్తితో కోరుకొనుచున్నాము.

**అంతర్జాతీయ జాషువా పరిచర్యలు**

1. ఒక నిమిషము ప్రార్థన చొరవ (యౌవన మరియు కిడ్‌కేర్ కొరకు గ్లోబల్ విజన్)- యౌవన మరియు పిల్లలకొరకు గ్లోబల్ విజన్ ప్రతి దినము రాత్రి 10 గంటలకు నిర్వహించబడును.
2. ఒక గంట గొలుసు ప్రార్థన - ప్రపంచములోని సంఘములు మరియు విశ్వాసుల కొరకు సమర్పించబడినది.
3. సెమినార్లు, క్యాంపులు, వర్క్‌షాప్స్- అవి ఫలవంతముగా మరియు ఆత్మచేత నడిపించబడేవిగా ఉండునట్లు.

మా భాగస్వాములలో అనేకులు మరియు మిషనరీలు ప్రపంచవ్యాప్తముగా సేవచేయుచున్నారు. మన ప్రభువైన యేసుక్రీస్తును సేవించుటకు ఈ మిషన్‌నందు మాతో కలవటానికి మిమ్ములను ప్రేమతో ఆహ్వానిస్తున్నాము!

### విరామ బైబిల్ పాఠశాలలు (వి బి యస్)- మే 2025

ఈ నెలలో మా సంఘములలో మరియు ఇతర సంఘములలో జరుగుచున్న విరామ బైబిల్ పాఠశాలల కొరకు దయచేసి ప్రార్థించండి.

### చెన్నైలోని మా సంఘము కొరకు వి బి యస్ షెడ్యూల్

| | |
|---|---|
| 1. సంతోషపురమ్ | - ఏప్రిల్ 25 నుండి మే 01 వరకు |
| 2. వేలచేరి | - ఏప్రిల్ 30 నుండి మే 05 వరకు |
| 3. బాలాజీనగర్, పల్లికరనై | - ఏప్రిల్ 30 నుండి మే 05 వరకు |
| 4. చేపాక్ | - మే 05 నుండి మే 11 వరకు |

సహోదరులారా, మాకొరకు ప్రార్థించండి.

ఆయన సేవలో,

ప్రతిధ్వనించు పిలుపు టీమ్

E.mail : sam@echoofhiscall.org


**అత్యవసరముగా కావలసినది**

సెయింట్ పాల్ మెట్రిక్యులేషన్ పాఠశాల కొరకు

ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు కావాలి

ప్రతిధ్వనించు పిలుపు సంస్థ

విజయనగరమ్, మేడవాక్కమ్, చెన్నై-100.

మేము చక్కని అర్హతకలిగిన, అనుభవము కలిగిన, కష్టపడి పనిచేసే మరియు మిషన్‌మీద మనస్సు ఉండే క్రైస్తవుల కొరకు ఎదురుచూచుచున్నాము. బయోడేటాతో దరఖాస్తు క్రింది చిరునామాకు చేయుము

E.mail: sam@echoofhiscall.org

వాట్సాప్: (+91) 98412 71858





**అత్యంత ప్రాముఖ్యమైన గమనిక!**

భవిష్యత్తులో ప్రతిధ్వనించు పిలుపు తపాలా పంపకములో అనివార్యమైన అంతరాయములు కలుగవచ్చును. ఎటువంటి అంతరాయము కలుగకుండ ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుకొనుటకు మీరు కోరుకున్నట్లయితే, దయచేసి మీ పేరు, చిరునామా, ఈ-మెయిల్ మరియు వాట్సాప్ నంబర్ అను మొదలగువాటిని ఉత్తరము, ఈ- మెయిల్, ఫోన్ కాల్ లేక యస్ యమ్ యస్ లేక వాట్సాప్ వర్తమానము ద్వారా వెంటనే పంపించుము.

మీ సహకారము మీకు చక్కగా సేవచేయడానికి సహాయపడుతుంది!

మా చిరునామా :


ప్రతిధ్వనించు పిలుపు

10, మహమ్మద్ అబ్దుల్లా రెండవ వీధి, చేపాక్, చెన్నై- 600 005, ఇండియా

సెల్: ( + 91) 98412 71858/ 98410 71858 E.mail: sam@echoofhiscall.org

....1వ పేజి తరువాయి భాగము

99 గొఱ్ఱెలను గురించి అతడు శ్రద్ధ వహించలేదా? తప్పిపోయిన ఒక గొఱ్ఱె చాలా విలువైనది అని నేను గ్రహించాను - అయినప్పటికి, అతడు 99 గొఱ్ఱెలను ఎందుకు వెనుక విడిచిపెట్టాడు? వాటిని గురించి ఎప్పుడైన మీరు ఆశ్చర్యపోయారా? 99, తొమ్మిది వెండి నాణెములు మరియు పెద్ద కుమారుడు-99:9:1.

మీరు అటువంటి పరిస్థితిలో ఉన్నట్లయితే, తప్పిపోయిన ఒక దానిని వెదకుటకు మీరు 99 గొఱ్ఱెలను విడిచిపెడతారా? అతడు వాటిని విడిచిపెట్టడము మాత్రమే కాదు అయితే అతడు వాటిని అరణ్యములో విడిచిపెట్టాడు. అది నన్ను ఇంకా ఎక్కువగా ఆలోచించునట్లు చేసినది. అది సురక్షితమైన స్థలము కాదు- అతడు వాటిని దొడ్డిలో లేక సురక్షితమైన ఆవరణములో విడిచిపెట్టలేదు. అవి బయటి ప్రదేశములో ఉండెను, అడవి మృగములు మరియు ఇతర ప్రమాదములచేత ఆవరించబడియుండెను. తప్పిపోయిన దానిని వెదకడానికి వెళ్లినప్పుడు ఆ తొంబది తొమ్మిదింటిని పోగొట్టుకొని ఉండేవాడు.

నేను ఆలోచించిన విధముగా ఎవరైనా ఆలోచన చేసి ఉంటారేమో నేను ఎరుగను. తప్పిపోయిన గొఱ్ఱె యౌవనములో ఉండవచ్చును మరియు ఆసక్తిగా, అన్వేషించడానికి ఆసక్తిగా ఉండి ఉండవచ్చును మరియు ఈ ప్రక్రియలో అది తప్పిపోయినది. లేక ఒకవేళ అది తిరుగుబాటు చేసేదిగా మరియు అవిధేయత చూపేదిగా, ఎల్లప్పుడు అటు ఇటు తిరిగేదిగా, కాపరి నడుపుదలను పట్టించుకోనిదిగా ఉండవచ్చును.

కారణముతో సంబంధము లేకుండ, కాపరి అరణ్యములో 99 గొఱ్ఱెలను విడిచిపెట్టుటకు ఇష్టముగా ఉండెను- అవి బహిర్గతముగా మరియు హానికరమైన ప్రదేశములో ఉన్నప్పటికి, తప్పిపోయిన దానిని వెదకుటకు వాటిని విడిచిపెట్టెను. కొంత సమయము ఈ ఆలోచన నా మనస్సులో ఉండెను. అటువంటి నిర్ణయము తీసుకొనుటకు ఒక కారణము ఉండి ఉండవచ్చును.

## 99 గొఱ్ఱెలమీద అతని విశ్వాసము



## 1. ఐక్యత యొక్క శక్తి!



*The power of unity!*

బహిర్గతమైన అరణ్యములో వాటిని విడిచిపెట్టుటకు కాపరి 99 గొఱ్ఱెలమీద అపారమైన విశ్వాసమును కలిగియుండవచ్చును. అవి ఒకదానికొకటి అండగా ఉన్నాయని అతడు భావించియుండవచ్చును - ఐక్యతతో కలిసి నిలిచియున్నాయి, అన్ని సమయాలలో ఒకదానికొకటి సంరక్షించుకోవడానికి మరియు సహకారము అందించుకోవడానికి సమర్పణ కలిగియుండెను. అపాయ సమయములో కూడ, అవి బలీయమైన సైన్యముగా ఐక్యత కలిగి యుండగలవు. కలిసియుండే విధముగా కాపరి వాటికి శిక్షణ ఇచ్చియున్నాడని నేను నిశ్చయముగా ఎరుగుదును. ఒక గొఱ్ఱె దాడికి గురియైనట్లయితే, మిగిలిన 98 దానికి సహాయము చేయుటకు సహజసిద్ధముగా పరుగెత్తికొనివస్తాయి- భీకరమైన రక్షణ, వాటిని అవి కాపాడుకోవడములో కదలని విశ్వాసముతో ముందుకు వస్తాయి. ఐక్యతలో చాలా గొప్ప బలము ఉన్నది.

తప్పిపోయిన గొఱ్ఱె కూడ హానికరమైన స్థితిలో ఉన్నది అని కాపరి కూడ గ్రహించాడు- పూర్తిగా ఒంటరిగా ఉన్నది, కాపాడుటకు లేక సహకారము అందించుటకు ఇతర గొఱ్ఱెలు లేని స్థితిలో ఉండెను. బ్రతికే అవకాశాలు చాలా తక్కువగా ఉండెను, బయటి ప్రమాదములు మాత్రమే కాకుండ, ఒంటరిగా ఉన్న పరిస్థితి చాలా తీవ్రముగా ఉండెను. ఒంటరిగా ఉండుట అనేది ప్రమాదకరమైన పరిస్థితి. అందుకోసమే కలిసియుండాలని బైబిల్ మనలను ప్రోత్సహిస్తుంది:

మరియు మీలో ఇద్దరు తాము వేడుకొను దేనిని గూర్చియైనను భూమిమీద ఏకీభవించినయెడల అది పరలోకమందున్న నా తండ్రివలన వారికి దొరకునని మీతో చెప్పుచున్నాను (మత్తయి 18:19)

ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని చెప్పెను (మత్తయి 18:20).

సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము! (కీర్తనలు 133:1).

కొన్ని సమయాలలో, మన విలువలను పంచుకొనని, మెచ్చుకొనని, లేక యథార్థముగా ప్రేమించని ప్రజలచేత చుట్టబడి ఉండుటకంటే ఒంటరిగా ఉండుట మంచిది అని మనము భావించవచ్చును. మనకు సమీపముగా ఉన్నవారు మనలను అప్పగించి లేక గాయపరచువారుగా ఉండుట అనేది ప్రత్యేకముగా బాధతో కూడినది, ఎవరినైనా విశ్వసించుటకు అది కష్టతరము చేస్తుంది.

ప్రియమైన సహోదరులారా మరియు సహోదరీమణులారా, మీరు దీనిని అనుభవించినట్లయితే లేక అటువంటి అనుభవము ద్వారా వెళ్లుచున్నట్లయితే, ప్రభువు మీ గాయములను కట్టునని నేను ప్రార్థించుచున్నాను. యేసుక్రీస్తువారే తాను సిలువవేయబడుటకు వెళ్లు క్రమములో అప్పగించబడుట అను అనుభవమును అనుభవించాడు, కాబట్టి ఆయన మీ బాధను, ఆలస్యమును మరియు సందేహములను గ్రహించగలడు.

అవును, ఈ లోకములో ప్రజలను విశ్వసించుట అనేది చాలా కష్టముగా ఉండవచ్చును, బాధకరమైన విషయము ఏమిటనగా అనేకులు సంఘముగా కూడుకోవడానికి వెనుకంజ వేయుటకు ఇది ఒక కారణము. అక్కడ ఉన్నటువంటి ప్రజల కారణమున, మీరు సంఘముగా కూడుకొనక పోతున్నట్లయితే, మీరు వెళ్లాలని నేను మిమ్ములను ప్రోత్సహించుచున్నాను! ఇది దేవునియొద్దనుండి సలహా మాత్రమే కాదు గాని ఇది ఒక ఆజ్ఞయై ఉన్నది:

ఆ దినము సమీపించుట మీరు చూచినకొలది మరి యెక్కువగా ఆలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము (హెబ్రీ....10:25).

సంఘమునుండి మిమ్మును మీరు దూరము చేసుకొనవద్దు. అసంపూర్ణ ప్రపంచములో అసంపూర్ణ ప్రజల మధ్యలో నివసించుచున్నామని జ్ఞాపకముంచుకొనుము, అయితే పరిపూర్ణుడైన దేవుడు ప్రేమించుటకు కృపను మరియు వివేచించుటకు జ్ఞానమును ఇచ్చును. అపొస్తలుల కార్యములు 12వ అధ్యాయము, సంఘము కలసి ప్రార్థించినప్పుడు, దేవుడు పేతురు కొరకు చెరసాల తలుపును ఆశ్చర్యరీతిగా తెరచాడు. విశ్వాసులు ప్రార్థన మరియు సహవాసములో ఐక్యత కలిగియున్నట్లయితే అందులో గొప్ప శక్తియున్నది.

తరువాయి భాగము 6వ పేజిలో

GREAT COMMISSION PARTNERS
ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## మే 19 2025 నుండి 2025 జూన్ 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✞ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

మే 19. పిల్లలకొరకు మా విరామ బైబిల్ పాఠశాలలమీద దేవుని సమృద్ధియైన ఆశీర్వాదములను బట్టి

మే 20. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాలలు మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సు అను మొదలగునవి అక్కడలో ఉన్న వారికి సేవచేయుటకు సమర్పించ-బడ్డాయి.

మే 21. మా అనువాదకులు, ఉపసంపాదకులు, కో- ఆర్డినేటర్లు మరియు వారి కుటుంబములమీద దైవిక అనుగ్రహము కొరకు

మే 22. మా ప్రధానసంఘము మరియు శాఖ సంఘముల సభ్యులందరిమీద ఆశీర్వాదములనుబట్టి

మే 23. రాజకీయ మరియు మత సంబంధమైన వ్యతిరేకత ఉన్నప్పటికి మన క్రైస్తవ పరిచర్యల అభివృద్ధిని బట్టి

మే 24. గందరగోళ మరియు యుద్ధ భయము మధ్యలో అన్ని దేశాలమీద దైవిక కాపుదల ఉన్నందున

మే 25. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు గ్రేట్ కమీషన్ భాగస్వాములు మరియు వారి కుటుంబములమీద దేవుని కనికరమును బట్టి

మే 26. ఐదు నిమిషముల యూట్యూబ్ వర్తమానముల విషయమై సబ్‌స్క్రైబర్లు మరియు సాక్ష్యములు అభివృద్ధి చెందుచున్నందున.

మే 27. 2025, మార్చి 23వ తేదిన సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠ-శాల వద్ద నిర్వహించిన విడుదల మీటింగ్ మీద ఆశీర్వాదములను బట్టి

మే 28. మా బైబిల్ కోర్ (బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు) మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సుల యొక్క ప్రభావమును బట్టి

మే 29. మా పరిచర్య అక్కడలన్నిటి కొరకై దేవుని అద్భుత ఏర్పాటును బట్టి

మే 30. సమాజములోని అన్ని రంగములలో స్త్రీల సాధికారిత కొరకు న్యాయవాదమును బట్టి

మే 31. మా ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల సిబ్బంది మరియు వారి కుటుంబముల క్షేమము మరియు కాపుదల కొరకు

జూన్ 01. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల మరియు నెహెమ్యా బైబిల్ కళాశాలలు 2025-2026వ అకాడమిక్ సంవత్సరమున-కుగాను సఫలవంతముగా అడ్మిషన్ల ప్రక్రియను బట్టి

జూన్ 02. వేదాంత సెమినార్లను క్రమముగా నిర్వహించుటకు మమ్ములను బలపరచుటలో దేవుని కృపను బట్టి.

జూన్ 03. 1969వ సంవత్సరమునుండి మా మాసపత్రిక పరిచర్య విషయ-ములో ఆయన యొక్క నిరంతర ఆశీర్వాదములకొరకు.

## ✞ వీటి కొరకు ప్రార్థించుము.....

జూన్ 04. దేశాలమధ్య సమాధానము మరియు ఆర్థిక అభివృద్ధి కొరకు

జూన్ 05. పలురకములైన సామర్థ్యములలో మరియు కొలతలలో మా పరిచర్యల విస్తరణకై

జూన్ 06. దేవుని వాక్య ప్రకారముగా క్రైస్తవులు నడుచుకొనునట్లు మరియు క్రీస్తు లాంటి గుణమును కలిగియుండునట్లు

జూన్ 07. ప్రపంచమంతట ఉన్న క్రైస్తవ సంస్థల యొక్క యథార్థత మరియు మంచి పేరు కొరకు

జూన్ 08. మా సహకారులు, శ్రేయోభిలాషులు మరియు స్నేహితులు అను మొదలగువారు మా పరిచర్యలను ప్రార్థన మరియు ఆర్థిక-సంబంధమైన సహాయముచేత కాపాడునట్లు.

జూన్ 09. భూమిమీద దేవుని రాజ్యమును ముందుకు తీసుకొని వెళ్లే విషయములో నూతన దర్శనములను దేవుడు అనుగ్రహించు-లాగున.

జూన్ 10. ఆత్మసంబంధమైన మరియు శారీరక భయములకు వ్యతిరేకముగా అన్ని సంఘముల విషయమై దేవుని కాపుదల కొరకు.

జూన్ 11. అన్ని కుటుంబములలో ఐక్యత మరియు సమాధానము కొరకు

జూన్ 12. ప్రపంచమంతట ఉన్న టెలివిజన్ మరియు యూట్యూబ్ ప్రసంగీకుల యొక్క నడుపుదల మరియు అభిషేకమునుబట్టి.

జూన్ 13. మా సీనియర్ పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ యొక్క మంచి ఆరోగ్యము మరియు దైవిక కాపుదల కొరకు

జూన్ 14. ప్రపంచవ్యాప్తముగా అన్ని దేశాలలోని అన్ని రంగాలలో ఐక్యత మరియు అభివృద్ధి కొరకు.

జూన్ 15. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు గ్రేట్ కమీషన్ భాగస్వాములు మరియు వారి కుటుంబ సభ్యులపైన దేవుని కనికరము కొరకు.

జూన్ 16. మా ఉద్యోగస్థుల మంచి ఆరోగ్యము మరియు క్షేమము కొరకు మరియు వారి కుటుంబముల కొరకు.

జూన్ 17. రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు మరియు ప్రపంచమంతట ఉన్న ప్రభుత్వ అధికారులందరు జ్ఞానము మరియు యథార్థతతో నడుచుకొనునట్లు.

జూన్ 18. ప్రబలుచున్న వ్యాధులు మరియు వైరల్ ఫీవర్‌కు వ్యతిరేకముగా దైవిక కాపుదల కొరకు.

4వ పేజి తరువాయి భాగము...



***God miraculously opened the prison doors for Peter.***

ప్రేమ దోషములన్నిటిని కప్పును, మరియు మనము ఒకరికొకరము అవసరమై యున్నాము. ఇంగ్లీషులో ఒక చక్కని సామెత ఉన్నది అదేమనగా మీరు వేగముగా నడవాలంటే, ఒంటరిగా నడువుము. అయితే మీరు దూరముగా నడువాలంటే, ఎవరో ఒకరితో నడువుము. ఏది ఏమైనా, నడవడానికి మరియు సహవాసము కలిగియుండడానికి మీరు ఎవరిని ఎన్నుకుంటారు అనునది చాలా ప్రాముఖ్యమైనది, వారు మీమీద ప్రభావము చూపుదురు. ఇందుకోసమే మొదటి కీర్తన మీ జీవితములో సఫలత కొరకు కొందరి సహవాసమును తిరస్కరించుమని చెబుతుంది. ఐక్యత అనునది చాలా ప్రాముఖ్యమైనది, అయితే చెడు సహవాసము విపత్తునకు నడిపిస్తుంది.

యేసుక్రీస్తు లోతైన ప్రార్థనను చేశాడు అదేమనగా.... మనము ఏకమైయున్నలాగున, వారును ఏకమైయుండవలెనని...వారియందు నేనును నా యందు నీవును ఉండుటవలన వారు సంపూర్ణులుగా చేయబడి యేకముగా ఉన్నందున... (యోహాను 17:22-23).

తప్పిపోయిన గొఱ్ఱె విషయమై కాపరి యొక్క పట్టుదల దేవుని యొక్క తీవ్రమైన దయకు శక్తివంతమైన ఉదాహరణ, 99 గొఱ్ఱెలు పెద్ద సమాజమును సూచిస్తుంది తప్పిపోయిన వారు తిరిగివచ్చినప్పుడు సంతోషించువారైయున్నారు. ఒక గొఱ్ఱె తిరిగి వచ్చినప్పుడు, తప్పిపోయిన గొఱ్ఱె మాత్రమే కాదు సంతోషించేది అయితే మంద మొత్తము సంతోషించునదై యుండును. ఇది మనకు బోధించునది ఏమనగా దేవుడు ప్రతి ఒక్కరి పట్ల గౌరవమును కలిగియున్నాడు మరియు తిరిగి వచ్చుట అనేది సమాజ సంఘటన-ప్రతి ఒక్కరు సంతోషించుటకు మరియు తప్పిపోయిన వారిని తిరిగి మందలోనికి తీసుకొనివచ్చుటకు ఒక ఆహ్వానము.

## 2. అప్రమత్తత మరియు చురుకైన పునరుద్ధరణకు పిలుపు

99 గొఱ్ఱెలు అప్రమత్తముగా మరియు మెలకువగా ఉండాలని కాపరి ఎదురుచూచును. ఏదైనా తప్పిపోతుంటే మరియు దానిని మొదట గమనించి సాత్వికముతో దానిని తిరిగి తీసుకొనివచ్చుటకు ఇవి పిలువబడ్డాయి. 99 గొఱ్ఱెలు గొప్ప బాధ్యతను కలిగియున్నాయి-ఒకటి తప్పిపోయినదని కాపరి ఏ విధముగా ఎరిగాడు? నిశ్చయముగా, వాటిలో ఒకటి హెచ్చరికను తెలియజేసియుంటాయి. ఒకవేళ అది తప్పిపోయిన గొఱ్ఱె యొక్క తల్లి, సహోదరుడు, సహోదరి, స్నేహితుడు, తాత లేక భార్యనో లేక భర్తనో అయి ఉండవచ్చును. అది ఒకవేళ పెద్ద గొఱ్ఱె అయివుంటే, చిన్న గొఱ్ఱెలు గమనించి కాపరికి తెలియజేసియుంటాయి.

మిగిలిన 99 గొఱ్ఱెలు అప్రమత్తముగా ఉండాలని యేసుక్రీస్తువారు ఎదురుచూచుచున్నారు. 99లో మీరు ఒకరు అని మిమ్మును గురించి మీరు ఆలోచించినట్లయితే, తప్పిపోయిన దాని విషయమై మీరు బాధ్యత కలిగియున్నారు. మన కుటుంబ సభ్యులు స్నేహితులు మరియు అందరికి పైన మన సంఘముపట్ల జాగ్రత్త తీసుకొనేవారముగా ఉండాలి. అనేకసార్లు, మన చుట్టు ఉన్నవారు వారి విశ్వాసమందు సురక్షితముగా ఉన్నారని మనము ఊహిస్తాము, అయితే 99 మధ్య, కొన్ని అటు ఇటు తిరుగుచు ఉండవచ్చును. మెలకువగా ఉండుము!

శత్రువు సమీపించుట చూచినప్పుడు, ప్రజలను హెచ్చరించుటకు కావలాదారుడు బాకా ఊదును (యెహెజ్కేలు 33:3-9).

అదే విధముగా, 99 గొఱ్ఱెల సమర్పణ ఆత్మసంబంధమైన ఉదాసీనతను నివారించుటలో సహాయపడుతుంది మరియు సమాజమంతటి యొక్క ఆరోగ్యమంతటిని బలపరుస్తుంది. ఆయన మనలను ఏ స్థలములలోనైతే ఉంచాడో అక్కడ మనలను కావలాదారులుగా ఉండు స్థాయిని అనుగ్రహించాడు - మెలకువగా ఉండుము!

## 3. ఉదాసీనత మరియు స్వనీతికి వ్యతిరేకముగా హెచ్చరిక!

99 గొఱ్ఱెలలో భాగమైయుండుట అనేది కొన్నిసార్లు- క్షేమముగా ఉన్నామని మరియు కాపాడబడుచున్నామని భావించునట్లు చేసి- ఉదాసీనతకు నడిపిస్తుంది మరియు స్వనీతి అనే వైఖరికి నడిపిస్తుంది. నేను మందలో ఉన్నానని మనము ఆలోచించవచ్చును. నా నుండి ఏమైతే కోరబడినదో దానిని నేను చేయుచున్నాను. నేను నా కాపరిని అనుసరించి లోబడుచున్నాను, నేను అటు ఇటు తిరుగు గొఱ్ఱెవలె కాదు. ఏదిఏమైనా, 99 గొఱ్ఱెల యొక్క క్షేమము క్షేమము విషయమై ఒక తప్పుడు భావనను కలిగించవచ్చును. మందలో భాగమైయుండుట అనేది ఒక గొఱ్ఱెను ఆత్మసంబంధముగా రోగ నిరోధకతను కలిగియుండేటట్లుగా లేక ఏ కొరతలేనిదానిగా చేయదు.

నాకు మారుమనస్సు అవసరములేదని విశ్వసించు ఒక నీతిమంతుని ఉపమానము సవాలు

తరువాయి భాగము 9వ పేజిలో

NEHEMIAH BIBLE COLLEGES,
Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Qualification : 10th Standard & above
ECHO OF HIS CALL 1969-2019 REACHING NATIONS
Rush for admission! Medium :Tamil (Part Time)
Hindi (Residential) (Sponsorship Available)
Diploma in Theology
Recognised by International Christian Leaders & Senior Pastors for the past 55 years
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## MAIN CHURCH PROGRAMMES

1. Prayer Service : 24 hours
2. **ECHO OF HIS CALL** - Monthly Magazines :English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikan.
3. **BIBLECOR** - Basic Bible Courses (English, Tamil & Hindi)
4. Theological Correspondence Courses: English & Tamil
5. Nehemiah Bible Colleges (Chepauk, Santhoshapuram & Velachery)
6. Great Commission Partners (Network of Pastors)
7. Training Programmes – Seminars & Retreats
8. Crusades
9. Literature Distribution and Follow Up
10. Gospel Printing Press - Publications
11. St. Paul's Matriculation School - Village English High School
12. Sunday Schools (Chepauk) : 10.30 a.m. Sunday & (Velachery, Balaji Nagar & Santhoshapuram) 3.00 p.m. Sunday
13. **Early Morning Service : 5.30 a.m. Sunday**
14. **Preliminy Service : 8.00 a.m. Sunday**
15. **Tamil Service : 8.30 a.m. Sunday**
16. **Youth Meeting : 11.00 a.m. Sunday**
17. **Fellowship Lunch : 1.00 p.m. Sunday**
18. **Hindi Service : 4.00 p.m. Sunday**
19. **Telugu Service : 5.00 p.m. Sunday**
20. **English & Hindi Service : 6.00 p.m. Sunday**
21. Feedback Time : 7.30 p.m. Sunday
22. Women's Prayer : 5.30 p.m. Wednesday
23. Men's Prayer : 7.00 p.m. Friday
24. Discipleship Meeting : 6.00 p.m. Saturday
25. House Meetings : 6.30 p.m. Tuesday & Thursday
26. Special Holy Communion : 6.00 a.m. 1st day of each month
27. Ministers' Meeting : 6.00 p.m. First Saturday
28. Parents' Prayer : 4.00 p.m. First Sunday
29. Night Prayer : 9.30 p.m. Third Friday
30. Fasting Prayer : 9:30 a.m. Second Saturday
31. Holy Communion : Second Sunday Services
32. Youth / Kid Prayer : 10.00 p.m. daily (over phone)
33. Staff Devotion : 9.00 a.m. daily
34. Office : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

**చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)**

## విడిచిపెట్టవద్దు! ఉపసంహరించుకోవద్దు!

నాయెదుట నీతిమంతుడైనవాడు విశ్వాసమూలముగా జీవించును గాని అతడు వెనుకతీసిన యెడల అతని యందు నా ఆత్మకు సంతోషముండదు. అయితే మనము నశించుటకు వెనుకతీయువారము కాము గాని ఆత్మను రక్షించుకొనుటకు విశ్వాసము కలిగినవారమై యున్నాడు (హెబ్రీ...10:38-39).

నా పరిచర్య తొలిదినములనుండి, ఏ మానవ సహకారము మీద ఆధారపడకుండ, నేను గొప్ప ఇబ్బందులను ఎదుర్కొన్నాను మరియు చెప్పలేనటువంటి కష్టములను నేను నివసించి ప్రజల మధ్యలో సహించాను. నిద్రలేని రాత్రులు మరియు భయపడిన దినములు దేవుడు నన్ను నిజముగా పిలిచాడా లేక నా స్వంత ఇష్ట ప్రకారముగా పరిచర్యలో ప్రవేశించానా అని నన్ను నేను ప్రశ్నించుకొనునట్లు చేసినది.

నేను ఆకలిగొనిన సమయములు మరియు శారీరక దాడులు ఎదుర్కొన్న సమయములు, అయినప్పటికి దేవుడు నిశ్శబ్దముగా నిలిచియుండెను. ఆయన నా ప్రార్థనలను ఆలకించలేదు. అనేక సందర్భములలో, నేను విడువబడినట్లుగా భావించాను. అయితే కాలము గడిచిన కొలది, నేను గ్రహించినదేమనగా ఆయన నిశ్శబ్దముగా ఉండుట అనేది కూడ ఆయన ఇచ్చు జవాబు- ప్రపంచము మరియు దాని ప్రజలను గురించి నాకు పాఠమును నేర్పించుచుండెను.

1979నందు, యేసుక్రీస్తుయొక్క సువార్తను ప్రకటించుచున్నప్పుడు, నేను తీవ్రమైన హింసను ఎదుర్కొన్నాను. నేను బాడుగ ఇంటిలో ప్రార్థన సభలను నిర్వహించుచున్నప్పుడు, కొంతమంది ఇంటి యజమానిని సమీపించి నాపై అబద్ధపు నిందలు మోపారు. అక్కడ ప్రజలు కూడుకోకుండ చేయుమని ఆమెను ఒప్పించారు.

విరిగిన హృదయముతో, నేను ఇంటికి తిరిగివచ్చాను, తలుపులకు తాళములు వేశాను మరియు వంటగది మరియు స్నానపు గదిలో ఉన్నటువంటి నీటి కొళాయిలన్నిటిని త్రిప్పి బిగ్గరగా ఏడ్చి ప్రభువుకు మొఱ్ఱపెట్టాను. ప్రవహించుచున్న నీరు నా కేకలు బయటి ప్రపంచమునకు తెలియకుండ చేశాయి. అయినప్పటికి, దేవుడు నిశ్శబ్దముగా ఉండెను.

నా జీవితమును చూచి, నేను ఒకవైపు సవాళ్లను మరియు కష్టములను ఒకవైపు, మరియు మరొకవైపు, నన్ను తన పరిచర్యకు పిలిచిన నా యజమాని నిశ్శబ్దముగా నిలిచియుండెను, నాకు సహాయము చేయుటకు ఆయన ఏమైనా చేస్తున్నట్లు నాకు కనిపించలేదు. అదే సమయములో, నన్ను వ్యతిరేకించుచున్నవారు దినదినము బలపడుచుచున్నారు, బహిరంగముగా నన్ను అపహసించుచుండిరి. వారు నేను పనిచేసే ప్రభుత్వ కార్యాలయములోనికి కూడ ప్రవేశించి, నాతోటి పనివారి యెదుటే నామీద అబద్ధపు సంగతులను తెలియజేస్తు మరియు అపవాదులు వేశారు.

నేను ఎంతగానో ఇబ్బందికి గురియయ్యాను- కోపానికి గురియయ్యాను, భయపడ్డాను మరియు వారు నా మీదికి తీసుకొనివచ్చిన హానివలన అధిక బాధకు గురియయ్యాను. ఆ దినము, నేను నిరాశతో కేకలు వేశాను:

ఓ ఇశ్రాయేలు ప్రభువా, ఓ అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబు దేవా! నేను ఇక ఎంతమాత్రము సహించలేను మీ నిశ్శబ్దమును! మీరు నాకు బదులుగా కార్యమును చేయకపోతే, ఎవరికి మీరు సహాయము చేస్తారు? మీరు నన్ను కాపాడుటకు తిరస్కరించినట్లయితే, నేను ఎక్కడికి తిరగగలను?

అయినప్పటికి, ఎటువంటి సమాధానము లేదు, నడిపింపు లేదు, స్ఫూర్తిలేదు- కేవలము నిశ్శబ్దము. నా ఆత్మ పూర్తిగా ఇబ్బందికి గురియైనది. ఆ రాత్రి, నా నిరాశలో, ఇంటికి మరియు పరిచర్యకు సంబంధించిన సామాగ్రినంతటిని మూట కట్టుకొని వాటినన్నిటిని విడిచిపెట్టి నా స్వంత గ్రామమునకు తిరిగి వెళ్లాలని సిద్ధపడుచుంటిని.

...క్రూరమైన ఖడ్గమునకు భయపడి వారందరు తమ ప్రజలయొద్దకు వెళ్లుచున్నారు తమ తమ దేశములకు పారిపోవుచున్నారు- యిర్మీయా 50:16.

తెల్లవారుజామున 2 గంటలకు సరిగ్గా, నా తలుపును ఎవరో కొట్టుచున్నట్లుగా నేను విన్నాను. నా చేతులు వణుకుచుండెను మరియు నేను నిస్సహాయ స్థితిని మరియు భయమును ఎదుర్కొన్నాను. తుదకు, ఒక తెల్లటి గడ్డముతో ఒక వృద్ధుడిని తలుపు తెరచిన తరువాత చూశాను, ఆ వృద్ధుడు తన భుజముమీద ఒక సంచిని మరియు ఆహారమును మోసికొనియుండెను.

మీరు ఎవరని? నేను అడిగాను. ఈ సమయములో మిమ్ములను ఎవరు నడిపించారు? దేవుడు నా ప్రార్థనలకు జవాబును ఇవ్వలేదు కాబట్టి నేను నా స్వంత గ్రామమునకు వెళ్లుటకు సిద్ధపడుచుంటిని అని కూడ అతనికి తెలియజేశాను. ఏది ఏమైనా, తనను లోనికి అనుమతించుమని అతడు నన్ను వేడుకున్నాడు, ఆ సమయములో ఆ పరిస్థితిని చూచు ఇరుగుపొరుగువారు అపార్థము చేసుకుంటారని నాకు వివరణ ఇచ్చాడు. నేను అయిష్టముగానే అతనిని ఇంటిలోనికి ఆహ్వానించాను.

నా కుమారుడైన శ్యామ్, నేను మీ స్నేహితుడైన పాస్టర్. జె యస్ డ్యానియేల్ అని అతడు ప్రారంభించాడు. మేము చివరిసారిగా కలిసి చాలా సంవత్సరములు అయింది మరియు మీరు నన్ను మరిచిపోయి ఉండవచ్చును కాబోలు. పట్టణములో నా పరిచర్యను ముగించుకొని నా గ్రామమునకు నేను తిరిగి వెళ్లుచుంటిని, అయితే నా చివరి బస్సును అందుకోలేక పోయాను. నేను ఆటోను బాడుగకు మాట్లాడుకోవడానికి నా దగ్గర డబ్బులు లేవు, అంతమాత్రమే కాదు ఈ పట్టణములో నిద్రించుటకు నాకు స్థలము కూడ లేకుండెను. నేను చెన్నైలోని మౌంట్ రోడ్డు నందు నడుచుచున్నప్పుడు, ఈ రాత్రి నిన్ను కనుగొనడానికి దేవుడు నాతో స్పష్టముగా మాట్లాడాడు. మీరు ఈ స్థలమును విడిచిపెట్టకూడదు. నిన్ను పిలిచిన దేవుడు నిశ్శబ్దముగా ఉన్నాడని నీవు ఆలోచించవద్దు,

*************

భవిష్యత్తులో నీకు ఉత్తమ భవిష్యత్తును ఇచ్చుటకుగాను ఆయన మార్గమును సిద్ధము చేయుచున్నాడు. నీ జీవితములో ఏదో ఒక గొప్ప కార్యమును నెరవేర్చుటకు ఆయన నిన్ను పదును చేయుచున్నాడు. నీవు విశ్వసించినట్లు ఆయన నిశబ్ధముగా ఉన్నవాడు కాడు. యెరూషలేము నుండి సువార్త ప్రకటింపబడాలి (యెషయా 2:3, మీకా 4:2). ఈ పట్టణము నీ యెరూషలేము, కాబట్టి, ఈ పట్టణమును విడిచిపెట్టవద్దు.

నేను అతనికి విధేయత చూపటము తప్ప మరొక మార్గము లేకుండెను, మరియు నేను దేవుని ప్రేమను అనుభవించాను మరియు నా వంటి దీన సేవకుని జీవితములో ఆయన చేసిన ఆశ్చర్యకార్యములకు సాక్షిగా జీవించాను. పాస్టర్ డ్యానియేల్ మరియు ప్రభువైన యేసుక్రీస్తునుండి నేను క్షమాపణ కోరుకున్నాను, తరువాత నా పరిచర్యను కొనసాగించాను. దేవుడు నన్ను ఆశీర్వదించాడు. కొన్ని నెలల క్రితము, ఆయన నన్ను మరొక స్థలమునకు నడిపించాడు అక్కడ సఫలవంతమైన సేవకుడను అయ్యాను.

ప్రియమైన స్నేహితుడా, నిన్ను పిలిచిన దేవుడు నిన్ను విడిచిపెట్టాడని నీవు ఆలోచించుచున్నావా? మీ అభివృద్ధి చాలా నెమ్మదిగా ఉన్నందున నీ వృత్తిని మార్చుకోవాలని లేక వేరొక స్థలమునకు వెళ్లాలని నీవు విశ్వసించుచున్నావా? లేదు మీరు ఆలాగున చేయకూడదు. మిమ్ములను పిలిచిన దేవుడు నమ్మదగినవాడు. మీరు సమస్తమును కోల్పోయినప్పటికి, మీ భవిష్యత్తు ఇంకా నిలిచియుండును. కాబట్టి ఆశ్చర్యకార్యము నీ జీవితములో ఆయన చేయునట్లు ఆయనయందు విశ్వాస-ముంచుము-ఏదో ఒక మంచి కార్యము మీ జీవితములో సంభవించుటకు సిద్ధముగా ఉన్నది. ధైర్యము తెచ్చుకొని నీ హృదయమును నిబ్బరముగా నుంచుకొనుము యెహోవాకొరకు కనిపెట్టుకొని యుండుము- కీర్తన 27:14.

**********

6వ పేజి తరువాయి భాగము

చేయునదేమనగా, మేము క్షేమముగా ఉన్నాము అని భావించేవారికి కూడ దేవుని కృప అందుబాటులో ఉన్నది అని జ్ఞాపకము చేస్తుంది.

లేఖనము చెప్పుచున్నదేమనగా, అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు ( రోమా 3:23). ఈ విధముగా, 99 గొఱ్ఱెలు ఉదాసీనత లేక గర్వము యొక్క సూచనలు మనలో ఉన్నాయేమో అని మనలను మనము పరీక్షించుకొనునట్లు మనలను ముందుకు నడిపిస్తుంది.

తాను నిలుచుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను( 1 కొరింథీ...10:12). ప్రియమైన స్నేహితులారా,

తప్పిపోయిన గొఱ్ఱెను వెదకుటకు వెళ్లిన కాపరిని నేను ఎంతగానో మెచ్చుకొనుచున్నాను అదే విధముగా నేను సమానముగా అతడు 99 గొఱ్ఱెలమీద కలిగియున్న నమ్మకమును బట్టి కృతజ్ఞుడనైయున్నాను. అవి క్షేమముగా ఉన్నప్పటికి, యేసుక్రీస్తు వారికి తెలియజేయుచున్నదేమనగా సురక్షితముగా ఉన్నాము అనే తప్పుడు భావనలో ఉండవద్దు. మందలో వారి స్థానము ఒక బహుమానము అని వారు ఖచ్చితముగా గుర్తించవలసియున్నది-భద్రముగా ఉండుటకు నిరంతర మారుమనస్సు మరియు దీనత్వము అవసరమైయున్నది. నమ్మదగినవారు కూడ నిరంతరము నూతనపరచబడటము మరియు దేవుని కృపపై ఆధారపడాలి అని ఈ 99 గొఱ్ఱెలు మనకు జీవముతో కూడిన జ్ఞాపకమును మనకు అనుగ్రహించుచున్నాయి.

99 గొఱ్ఱెలు ఖచ్చితముగా తప్పిపోయిన దాని కొరకు ప్రార్థించాలి!

**********

**URGENT NEED** for **CHRISTIAN OFFICE**

**1. COMPUTER OPERATORS**

**2. PRINTING PRESS OPERATORS**

**Contact : (+91) 98412 71858, E.mail : sam@echoofhiscall.org**

**NOTICE**

Please store the Mobile Phone numbers (+91) 98410 71858, (+91) 98412 71858 of Pastor S. Sam Selva Raj on your mobile phones.

- Editor

ప్రతిధ్వనించు పిలుపు

YouTube LIKE COMMENT

యూట్యూబ్ అనుదిన ధ్యానము యొక్క స్పందనలు!



**Bro. Shashi Tiwari**



**Sis. Mary Susan**

1. సహోదరుడు. స్టీఫెన్ రమణ, దక్షిణాఫ్రికా
   వావ్, ఎంతటి శక్తివంతమైన వర్తమానము ఈ ఉదయకాలపువేళ, నేను నిజముగా ఆశీర్వదించబడ్డాను
2. సహోదరుడు. శషి తివారి, ముంబాయి
   ప్రోత్సాహపరచిన ధ్యానమును బట్టి కృతజ్ఞతలు. అనుదినము ధ్యానము కొరకు మరియు అనువాదకుని కొరకు ప్రార్థించుచున్నాను.
3. సహోదరుడు. షౌల్ బెంజమిన్ షిండే, థానే
   ప్రేజ్ ద లార్డ్ పాస్టర్. నేను మీ వర్తమానములను యూట్యూబ్‌నందు క్రమముగా అనుసరించుచున్నాను. మీ వర్తమానముల ద్వారా దేవుడు నన్ను ఆశీర్వదించుచున్నాడు. దేవునికి స్తోత్రము మరియు దేవుడు మిమ్ములను మరింత ఎక్కువగా ఆశీర్వదించునుగాక.
4. సహోదరి. మేరి సూసన్, వైజాగ్
   ఉదయకాలపు యూట్యూబ్ వర్తమానములను బట్టి మీకు వందనములు. నేను నిజముగా ఆశీర్వదించబడ్డాను.



***Bro. Stephen Ramana***



***Bro. Shaul BenjaminShinde***

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### 1. Bank : State Bank of India

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | S. Sam Selva Raj |
| A/C No. | : | 1023 2934 679 |
| IFSC | : | SBIN 00 00 249 |
| SWIFT CODE | : | SBI NIN BB 455 |

### 2. Bank : ICICI Bank

| | | |
|---|---|---|
| Branch | : | Anna Salai, Chennai-6 |
| Name | : | Echo of His Call |
| A/C No. | : | 6038 0502 2319 |
| IFSC | : | ICIC 000 6038 |

### 3. Bank : State Bank of India

(This Account is for Tax Exemption for Indians only )

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | Echo of His Call Educational Trust |
| A/C No. | : | 1023 2923 805 |
| IFSC | : | SBIN 00 00 249 |

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ
*****
E.mail : sam@echoofhiscall.org

# ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-    జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at
"Egmore RMS Patrika Channel"
on 6th MAY , 2025
If un-delivered please return to:
**ECHO OF HIS CALL (TELUGU)**
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers**, New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**